శ్రీ విశ్వావసు
17 వ వసంతంలోకి
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 05 మే 2024 పేజీలు 8

# ప్రధాని పర్యటన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీతో చర్చించిన కలెక్టర్

గన్నవరం, మే 4, మేజర్ న్యూస్:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం గన్నవరం విమానాశ్రయంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, ఇతర పోలీసు అధికారులు, విమానాశ్రయం భద్రత అధికారు



లతో ప్రధాని భద్రత ఏర్పాట్లపై చర్చించారు. ఈ నెల 8 న భారత ప్రధాని నరేంద్ర మోడీ విజయవాడ పర్యటన సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో భద్రత ఏర్పాట్లు, కాన్వాయ్ , జిల్లా పరిధిలో ప్రధాని పర్యటించే రోడ్డు మార్గం జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించారు.

ప్రధాని పర్యటన నేపథ్యంలో కలెక్టర్ గన్నవరంలో సామాజిక ఆరోగ్య కేంద్రం, పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రి ఎస్పీ కలిసి సందర్శించారు. అత్యవసర పరిస్థితులలో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు.

### అబద్ధపు ప్రచారాలు, హామీలతో

## కూటమి అభ్యర్థులు తిరుగుతున్నారు

- షేక్ ఆసిఫ్. కేశినేని నాని ఎన్నికల ప్రచారం
- మైనారిటీలను బీసీలను మోసం చేసి దొడ్డిదారిలో టికెట్ సంపాదించిన వ్యక్తి సుజనా చౌదరి
- చిన్నపిల్లవాడిని అడిగిన విజయవాడ అభివృద్ధికి కారణం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనే చెబుతారు



విజయవాడ పశ్చిమ,మేజర్ న్యూస్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, 40వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ లిశ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డిలి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయవాడ వైయస్సార్సీపీ తరువాయి 2లో..

## పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి



7లో.

### డబ్బుపోయినా ఇతిరిగి సంపాదించుతోవచ్చు

## స్వేచ్ఛనికోల్పోతే సహించేది లేదు!



- గుడివాడలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయభేరీ యాత్ర
- జన సముద్రమైన గుడివాడ వీధులు
- రోడ్ షో - పవన్ సభకు పోటెత్తిన ప్రజానీకం

గుడివాడ, మే 4, మేజర్ న్యూస్: డబ్బు పోయిన బాధపడను తిరిగి సంపాదించుకుంటాం స్వేచ్ఛను కోల్పోతే సహించేది లేదు,వైసీపీ పాలనలో ప్రజల స్వేచ్ఛ కోసమే నేను పోరాడుతున్నానని పవన్ కళ్యాణ్ అన్నారు.గుడివాడలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయభేరీ యాత్ర శనివారం జరిగింది.గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి ప్రదాత సోదరుడు వల్లభనేని బాలశౌరిను భారీ తరువాయి 2లో..

## అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టండి

-జగనన్న పాలన దేశానికే ఆదర్శం
-టిడిపి కోర్టులో కేసులు వేసి అభివృద్ధిని అడ్డుకుంటుంది
-ఉదయభాను ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన
-హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

జగ్గయ్యపేట, మే 4, మేజర్ న్యూస్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించు కోవాలని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభానుఅన్నారు. నియోజకవర్గంలోని, నందిగామ మండలం, జొన్నలగడ్డ, రామిరెడ్డిపల్లి గ్రామాల నందు ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వారికి ఆ గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, హారతులిచ్చి పూల వర్షం కురిపించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగనన్న పాలన దేశానికే ఆదర్శమని దేశంలో ఏ రాష్ట్రంలో అందించని సంక్షేమ



పథకాలను మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. జగనన్న సహకారంతో జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. జొన్నలగడ్డ, రామిరెడ్డిపల్లి గ్రామాల నందు నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పంట నష్టపోతే రైతన్నలకు నష్టపరిహారాన్ని అందించారన్నారు. కోటిరూపాయల వ్యయంతో గ్రామాలలో నూతనంగా సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఇలా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంటే తెలుగుదేశం పార్టీ వాళ్లు కోర్టులో కేసులు వేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు అని అన్నారు. మే 13 జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా కేశినేని నాని ని ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### బిడ్డల భవిష్యత్తు కోసం

## ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం

- టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- పశ్చిమం పసుపుకి అనుకూలం
- వైసిపి నుంచి టిడిపిలోకి వెస్ట్ నుంచి ఆగని వలసలు
- టిడిపి కండువా కప్పుకున్న ఎస్సీసెల్ స్టేట్ ప్రధాన కార్యదర్శి
- వైసిపి గుడ్ బై చెప్పిన వెస్ట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి
- 38వ, 39వ, 55వ డివిజన్స్ లో ఖాళీ అయిన వైసిపి
- టిడిపిలో చేరిన 450 వైసిపి కుటుంబాలు

విజయవాడ , మేజర్ న్యూస్: జగన్ పాలన ఎంత దుర్మార్గం వుందో గత ఐదేళ్ల నుంచి చూస్తున్నాము. జగన్ ఎంత పెత్తందారో, ఎంత నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తాడో వైసిపి నాయకలు, కార్యకర్తలు ఆ పార్టీ వీడి టిడిపి లోకి వస్తున్న వారిని ప్రజలు ఇంకా బాగా అర్థం చేసుకోవాలి. జగన్ కక్షపూరిత రాజకీయాలు ఆ పార్టీ నాయకులకి నచ్చటం లేదు. రాష్ట్రాభివృద్ధి జగన్ తో సాధ్యం కాదని అర్థం చేసుకుని



తెలుగుదేశంపార్టీ లోకి అడుగుపెట్టిన అందరికీ బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అభినందనలు తెలియ జేస్తూ...స్వాగతం పలికారు. గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో పశ్చిమ నియోజకవర్గం వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి తరువాయి 2లో..

### ప్రతి అడుగు పెనమలూరు నియోజకవర్గం

## అభివృద్ధి వైపు

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో జోగి రమేష్



7లో.

# (మొదటిపేజీ తరువాయి)
# స్వేచ్ఛనికోల్పోతే సహించేది లేదు!

మెజార్టీతో గెలిపించాలని కోరారు.మోడ్రన్ సైకిల్ పై వస్తున్న టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అరాచక వాదులను తొక్కుకుంటూ వెళతారన్నారు.బూతులు తిట్టే వారిని సైకిల్ చక్రం లేపి కొట్టుకుంటూ మరి విజయం సాధిస్తారని చెప్పారు.జననీరాజనాల మధ్య, వేలాదిమంది అభిమానుల వెంట రాగా జాతరను తలపిస్తూ పవన్ రోడ్ షో జరిగింది.ఏఎన్ఆర్ కళాశాల నుండి నెహ్రూ చౌక్ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఏఎన్ఆర్ కళాశాల హెలిప్యాడ్ వద్ద పవన్ కళ్యాణ్ కి ఎంపీ వల్లభనేని బాలశౌరి, టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము. స్వాగతం పలికారు.ఈసందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా జనసేన పార్టీని నేను నడుపుతున్నాను,కిందపడి, నలిగిపోయి, పోరాటాలు చేసి, దెబ్బలుతిని, అడ్డమైన వాళ్ల చేత బూతులు తింటున్నామన్నారు.ప్రజల కష్టాల కు నా వంతు సాయం చేయాలని తపన పడే వాడిని నేన్నారు.ప్రజాస్వామ్యం గడ్డు పరిస్థితుల్లో ఉంటే.. అడ్డుగోడగా నిలబడే వ్యక్తిని నేనని చెప్పారు.చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేశారు, అటువంటి అన్యాయం రేపు మీకూ జరగవచ్చు, రాజకీయ విభేదాలు ఉంటాయి కానీ కక్ష కట్టి మరీ ఇబ్బందులు పెట్టకూడదని ఆవేదన వ్యక్తం చేశారు.నేను జనసేనను కాపాడటానికి కాదు.. ఆంధ్రప్రదేశ్ ను కాపాడటానికి వచ్చానన్నారు.

విజయవాడ గుడివాడ మధ్యో రోడ్డు గోతుల మయం

రోడ్లు ఏమో గోతులు... నాయకుల నోటి వెంట వచ్చేదేమో బూతులు,పేకాట క్లబ్బులు ,దండాలు చెయ్యడానికి ఓపిక ఉంది, ప్రజలకు రోడ్లు వేయించడం, త్రాగునీరు అందించడానికి తీరికలేదా అని ఎద్దేవాచేశారు.ఇదీ వైసీపీ ప్రజప్రతినిధులు నేటి యువతకు నేర్పుతున్న సంస్కారమన్నారు.ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా మన ఆస్తి పత్రాలు మొత్తం జగన్ లాక్కుంటన్నారని,మన ముఖాన జిరాక్స్ కాపీలు పడేస్తే... వాటితో ఏం చేసుకోవాలో తెలియని పరిస్థితిలో కి నెట్టేస్తున్నారన్నారు.బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం రావడం ఖాయం.అయితే అది ఎంత మెజారిటీ వస్తుందనేది ప్రజలే చెప్పాలన్నారు.మద్యపాన నిషేధం అన్న వారు.. ఏపీలో మద్యాన్ని ఏరులై పారిస్తూ వ్యాపారిగా మారారని ఆరోపించారు.సీపీయస్ రద్దు అన్న వ్యక్తి.. మాట తప్పారు,ఇంటింటికీ రక్షిత మంచినీరు అన్న వ్యక్తి.. నీరు లేకుండా చేశారు.కొడాలి నానిని తిట్టాలని నాకేమీ వ్యక్తిగత ద్వేషం లేదు.మొన్న రాధాగారి పెళ్లి వేడుకలో కలిస్తే పలకరించానన్నారు.ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తే.. నా సొంత రక్తానికి కూడా ఎదురు తిరుగుతానని చెప్పారు.

ఎయిడెడ్ స్కూల్స్ లేకుండా చేసి.. పేదలకు మంచి విద్యను దూరం చేశారు,30వేల మంది ఆడవాళ్లు అదృశ్యం అయితే.. ఈ సీఎం కనీసం స్పందించలేదు,కాలువల్లో పూడికలు తీయక... నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు,12లక్షల ఎకరాల్లో నేడు వరి దిగుబడి తగ్గిపోయింది.. దీనికి వైసీపీ చేతకాని తనం కాదా అని పవన్ ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వం ఓడిపోయాక.. కాగితాల ముక్కలు జల్లండి,కొడాలి నాని ఓటమి చెందాక.. అటువంటి ఎగుర వేయండి,గుడివాడ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెనిగడ్ల రాముకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఇక్కడ నోరు పారేసుకునే ఎమ్మెల్యే నోరు కట్టడి చేయాలంటే.. వెనిగండ్ల రాముకే ఓటు వేయాలని తెలిపారు.

రాజకీయ నాయకులు తిట్టే బూతులకు, తిట్లకు ట్యాక్స్ వేస్తే.. నిధులకు కొరత ఉండదని నానీపాల్కే చెప్పారని పవన్ కళ్యాణ్ అన్నారు.వైసీపీ నాయకులు తిట్టిన ప్రతి తిట్టుకు పన్ను వేస్తే,, వైద్యం, విద్య పూర్తిగా ఉచితంగా ఇవ్వొచ్చని ఛలోక్తివిసిరారు.ఎమర్జెన్సీ కాలంలో ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం అయ్యాయి,పార్టీల పరంగా భిన్నాభిప్రాయాలు ఉంటాయి.. రాజకీయంగా విభేదించాలి,చంద్రబాబును, ఇతర నాయకులను, వారి ఇంట్లో ఆడవాళ్లను కూడా దూషిస్తే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు.జనసేన నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలశౌరిని గెలిపించాలి, సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రాముని గెలిపించాలని మరోసారి కోరారు.ఎండను కూడా లెక్కచేయకుండా అన్ని ప్రాంతాలు తీరుగుతున్నానంటే.. అది ప్రజల కోసమేనన్నారు.

వెనిగండ్ల రాము మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పేరులోనే వైబ్రేషన్ ఉంది, మన గుడివాడ వనికి పోతుందన్నారు. పవన్ కళ్యాణ్ గుడివాడ వచ్చినందుకు మేమంతా సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నామన్నారు. భయానిక వాతావరణం సృష్టిస్తున్న వైసీపీకి ఎదురు నిలబడమే కాక, ప్రజల క్షేమం కోసం అన్ని పార్టీలను ఏకం చేసిన ధీరుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. వైసీపీ అరాచకానికి అడ్డుకునేందుకు ఆయన ఒక్కసారి తొడగొడితే లక్షల మంది కదిలి వచ్చారని,

పవన్ కళ్యాణ్ స్ఫూర్తి, ఆయన ఇచ్చిన ధైర్యంతోనే తనలాంటి వారు ఎందరో పోరాడుతున్నారని చెప్పారు.పవన్ కళ్యాణ్ ఒకసారి కలిశాను, కానీ నాడు ఆయన చెప్పిన మాటలను నాలో ఎంతో స్ఫూర్తినినింపాయన్నారు.రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి గెలుపు ఖాయం అయిపోయింది, కాకపోతే ఎన్ని సీట్లతో గెలుస్తామన్నదే ప్రశ్న అంతే అన్నారు.

ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ మిట్ట మధ్యాహ్నం ఒంటి ఒంటి గంటకు, భగభగ మంటూ సూర్యుడు నడి నెత్తి మీదకు వచ్చినా సరే లెక్కచేయకుండా ఇంతమంది రావడం గొప్ప విషయమన్నారు. పవన్ కళ్యాణ్ అంటే ప్రజలకు ఉన్న అభిమానం మరోసారి ఇక్కడ కనిపిస్తుందని తెలిపారు. గుడివాడ లో రైల్వే గేట్లపై ఫ్లేవర్ల నిర్మాణానికి నిధులు సాధించాను, సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను అభివృద్ధి చేశాను,ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన హామీఇచ్చారు. కూటమి అధికారంలోకి రాగానే పోలవరం పూర్తి కావడం ఖాయం, డెల్టా ప్రాంతానికి రెండు పంటలకు నీరు వచ్చి తీరుతుందన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటనలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, జనసేన, టిడిపి నాయకులు, మండల పార్టీల అధ్యక్షులు గుడివాడ నియోజకవర్గ పరిధిలోని జనసేన, టిడిపి పార్టీల నాయకులు, వేలాదిగా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులు తిరుగుతున్నారు

పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్అలి తో, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తో కలిసి విజయవాడ వైయస్సార్సీపీ పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) ప్రచారం నిర్వహించారు.ఈ ఎన్నికల ప్రచారంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి పాల్గొన్ని మద్దతు తెలిపారు ఈ సందర్భంగా షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ కూటమి పార్టీ అభ్యర్థులు వాళ్లలో వాళ్లే గొడవ పడుతున్నారన్నారు.మేనిఫెస్టోను బైబిల్,



ఖురాన్, భగవద్గీతలా భావించి అమలు చేస్తున్న నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.మాయ మాటలు గారడీ మాటలతో చంద్రబాబు ప్రగల్భాలు పలుకుతున్నాడని ఆరోపించారు.చంద్రబాబుకు షాడో గా సుజనా చౌదరి ప్రవర్తిస్తున్నారన్నారు.

ప్రజాక్షేత్రంలో డబ్బుతో మాత్రమే ప్రజలను ఆకట్టుకోలేరు ప్రజాసేవ కావాలి,ప్రజలకు ఉపయోగకరమైన మ్యానిఫెస్టో జగన్ మోహన్ రెడ్డి గారి నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టో ఎంపీ కేశినేని నాని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ, ఎంతో మంది నాయకులకు ఆదర్శప్రాయు డయ్యాడన్నారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మీడియాతో మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఫ్లైఓవర్,బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్, ఎయిర్పోర్ట్ కట్టించింది నేనే అని అబద్ధపు ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్న వ్యక్తి సుజనా చౌదరి చిన్న పిల్లవాడిని అడిగిన చెప్తాడు ఆ ఫ్లైఓవర్లను ఎవరు నిర్మించారు అని అడిగితే.మైనార్టీలను, బీసీలను మోసం చేసి, దొడ్డిదారిలో టికెట్ సంపాదించిన వ్యక్తి సుజనా చౌదరి అవునా!కాదా!! అని నేను ప్రశ్నించారు.వెస్ట్ నీ బెస్ట్ చేస్తానని, బ్యాంకర్లను మోసం చేసినట్టు వెస్ట్ ప్రజలను కూడా మోసం చేయాలి అని చూస్తే జరగదు.పశ్చిమ నియోజకవర్గంలో సుజనా చౌదరి ఓడిపోవడం ఖాయం.సమర్థుడైన షేక్ ఆసిఫ్ 30వేల మెజారిటీతో గెలవబోతున్నారునాని గారు చెప్పారు.ఈ కార్యక్రమంలో.రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్. బండి నాగేంద్ర పుణ్యశీలా.జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్. జమలపూర్ణమ్మ. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్. షేక్ గౌస్ మొద్దీన్. రాష్ట్రమాజీ తోలేటి శ్రీకాంత్.రాష్ట్రం డైరెక్టర్లు. చంద్రశేఖర్ రెడ్డి. పాత శివాలయం చైర్మన్. బొమ్ము మధు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జు,వివిధ హోదాల్లో వైయస్సార్సీపీ కోసం పని చేస్తున్న నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం

శనివారం భారీ చేరికలు జరిగాయి. తెలుగుదేశం సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు నేతృత్వంలో, టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ సమక్షంలో మాజీ కార్పొరేటర్ మంటీ కోటేశ్వరరావు, వైసిపి ఎస్సీ సెల్ స్టేట్ ప్రధాన కార్యదర్శి మధిర ప్రభాకర్, వైసిపి పశ్చిమ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఏలూరు వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఈ ముగ్గురు వైసిపి వీడటంతో వీరికి మద్దతుగా 38వ డివిజన్, 39వ డివిజన్, 55వ డివిజన్ నుంచి దాదాపు 450 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. వీరందరికి కేశినేని శివనాథ్ పార్టీ కండువా కప్పి...సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో వైసిపి ఆ మూడు డివిజన్స్ లో వైసిపి ఖాళీ కావటంతో పాటు.....పశ్చిమ నియోజకవర్గంలో ముఖ్య నాయకులు ఆ పార్టీని వీడారని చెప్పవచ్చు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జగన్ రాక్షస పాలన అర్థం చేసుకుని రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని నమ్మి టిడిపిలోకి మీరంతా రావటం ఆనందంగా వుందన్నారు. అలాగే వైసిపి వీడి తెలుగుదేశం కుటుంబంలో కలిసిన నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. 2014-2019లో రాష్ట్రం లోటు బడ్జెట్ లో వున్న పశ్చిమ నియోజకవర్గాన్ని కొంతమేర అభివృద్ధి చేశామన్నారు. కనక దుర్గమ్మ ఫ్లై ఓవర్ నిర్మించటం జరిగింది. అందుకోసం



కనకదుర్గమ్మ కొండ ప్రాంతంలో చుట్టు వున్నవారికి నష్ట పరిహారం చెల్లించి మరోచోటకి తరలించటం జరిగిందని తెలిపారు. కొండ ప్రాంతం ఎక్కువ గా వున్న ఈ పశ్చిమ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సి వుందన్నారు. గత ఐదేళ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో వున్న వెస్ట్ నియోజకవర్గాన్ని సుజనా చౌదరి తో కలిసి అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. టిడిపిలో కుటుంబ సభ్యులైన మీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా దగ్గరుండి సుజనా చౌదరి తను కలిసి పరిష్కరిస్తామని తెలిపారు. ఇక ఎన్నికలకు సమయం ఎనిమిది రోజులే వుంది కాబట్టి...అందరూ కష్టపడి ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న ప్రజా ప్రభుత్వం, మంచి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకుని బిడ్డల భవిష్యత్తు కాపాడుకుందామన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఎంపిగా పోటీ గా చేస్తున్న తనకి సైకిల్ గుర్తు పై , ఎమ్మెల్యే అభ్యర్థికి పోటీ చేస్తున్న సుజనా చౌదరికి కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం బొమ్మసాని సుబ్బారావు మాట్లాడుతూ ఉపేంద్ర, రాజగోపాల్ ఎంపిలు గా వున్న సమయం నుంచే మాంటీ కోటేశ్వరరావు,మధిర ప్రభాకర్, ఏలూరు వెంకటేశ్వరరావు తెలుసు.. ఆ సమయంలో వారితో కలిసి పనిచేశాను. వైసిపి వీడి టిడిపిని నమ్ముకుని



కేశినేని శివనాథ్ నాయకత్వంలో ఏ నమ్మకంతో సేవ చేయటానికి వచ్చారో, ఆ నమ్మకం పోగొట్టుకోకుండా అందుబాటులో వుంటూ సేవ చేస్తారని తెలిపారు. అలాగే పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి విషయంలోనే కాదు..మీ సమస్యలను తీర్చే విషయంలో ఇద్దరు కలిసి అండగా వుంటారు.

ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ ప్రెసిడెంట్ పితాని పద్మ, క్లస్టర్ ఇన్ చార్జ్ బడుగు గణేష్, మాజీ కార్పొరేటర్ షేక్ కరీముల్లా, మాజీ కార్పొరేటర షేక్ ఖాదర్, యార్లపూడి పాల్, యు.వి. శివాజీ, పితా బుజ్జి, కామా దేవరాజ్, డాక్టర్ సంకె విశ్వనాథం, నరసింహాచౌదరి పాల్గొన్నారు.

# Format C-1

**[For candidate to publish in Newspapers, TV]**

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. union of India &Anr.)

**Name and Address of Candidate: Barre SreenivasaRao (Jai Bheem Srinivas)**
**Name Of Political Party:Telugu Rajadhikara Samiti Party**
**Name Of Election : AP General Elections-2024.**
**Name of Constituency: 12-Vijayawada Parliament Constituency**
**I,Barre SreenivasaRao (Jai Bheem Srinivas) ,a Candidate for the above mentioned election ,declare for public information the following detals about my Criminal Antecedents:**

| Sl.No | Pending Criminal cases | | | Details about cases on Conviction For criminal of Offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No and Status of Case | Section(s) of Act Concerned and Brief description of offence(s) | NameofCourt&Date(s)ofOrder(s) | DiscriptionofOffence(s)&Punishment imposed |
| 1 | III Addl. Junior Civil Judge, Vijayawada | CrNo.629/17,Satyanaryan Puram PS&Pending | Sec417,467,420IPC & Cheating, Dishonestly | Not Applicable | Not Applicable |
| 2 | Not Known | CrNo.926/20 Bhavanipuram P.S&UI | Sec182,506IPC&155(2) CrPC&False Information, Criminal Intimidation | Not Applicable | Not Applicable |
| 3 | Not Known | CrNo.574/22, Kanchikacherla,P.S &UI | Sec447,506,r/w34IPC&Criminal Trespass & Criminal Intimidation | Not Applicable | Not Applicable |

**(B)** Details about cases of conviction for criminal offences

| Sl. No | Name of Court & date(s) of order(s) | Description of offence(s)& punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NIL AND HENCE NOT APPLICABLE | | | |

## బాలసౌరి కొల్లు రవీంద్ర లను గెలిపించుకుంటేనే మన
# భవిష్యత్తు కు బంగారు బాటలు

**పి. వి. ఫణి కుమార్**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : వల్లభనేని బాలసౌరి కొల్లు రవీంద్ర లను గెలిపించుకుంటేనే మన భవిష్యత్తు కు బంగారు బాటలు, మన బిడ్డల భవిష్యత్తు బాగుంటుంది అని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, 45వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మచిలీ పట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లోని ఎన్నికల బూత్ నెంబర్ 84వ బూతు లో గల సిడింబి అగ్రహారంలో పి. వి. ఫణి కుమార్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్, టిడిపి నాయకులు, కొల్లేరు సత్యనారాయణ, బత్తిన అగస్తీశ్వర రావు, గంజాల కృష్ణమూర్తి ల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి గ్లాసు గుర్తు ఆరో నెంబరు, మచిలీపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర ఎన్నికల గుర్తు సైకిల్ రెండవ నెంబర్ కు ఓటు వేయమని ప్రజలను కోరారు. నమూనా ఓటర్ స్యాడులను ప్రజలకు చూపుతూ, గెలిచిన తర్వాత వారి ఇరువురు చేసే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్రలతోనే మన భవిష్యత్తు, మన బిడ్డల భవిష్యత్తు బాగుంటుంది అని ఇంటింటికి వెళ్తుంటే ప్రజలు స్వాగతిస్తున్నారు అన్నారు. యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర లతోనే సాధ్యమని ప్రజలు అంటున్నారు



అన్నారు. ఇంటింటికి వెళ్తుంటే కొంత మంది పెద్దలు మచిలీపట్నంలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేవని, పొట్ట తిప్పల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు అన్నారు. వైసీపీ పాలకులు గడిచిన ఎన్నికలలో అమరావతి రాజధాని అని చెప్పి నమ్మించి ఓట్లు వేయించుకుని అమరావతి రాజధానిని సర్వనాశనం చేశారని, అమరావతి రాజధాని సర్వనాశనం కావడంతో మన జిల్లా అభివృద్ధిలో వెనకడుగు వేసి మన భవిష్యత్తును పాలకులు నాశనం చేశారని ప్రజలు మండపడుతున్నారు అన్నారు. వైసీపీ పాలకులకు ఈఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో కచ్చితంగా బుద్ధి చెబుతామని ప్రజలు అంటున్నారు అన్నారు.

# మే 13న వేతనంతో కూడిన సెలవు

**జిల్లా ఎన్నికల అధికారి**



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : సాధారణ ఎన్నికలు 2024 సంబంధించి కృష్ణా జిల్లాలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ నెల 13వ తేదీ పోలింగ్ జరగనున్న దృష్ట్యా, కృష్ణాజిల్లాలో ఏదైనా వ్యాపార పారిశ్రామిక, అండర్ టేకింగ్, ఏ ఇతర సంస్థలలో పనిచేస్తున్న వ్యక్తులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 135 బి(1) ప్రకారం ఈ నెల 13వ తేదీని వేతనంతో కూడిన సెలవుగా ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి
# అబ్దుల్ మతీన్ విస్తృత ప్రచారం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం స్థానిక మల్కాపట్నం పికేఎం కాలనీ తదితర ప్రాంతాలలో మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అబ్దుల్ మతీన్ విస్తృత ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన చారిత్రక అవసరాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ జగన్ కు ఓటు వేసినా చంద్రబాబు కు ఓటు వేసినా అది బిజెపి ఖాతాలోకి వెళుతుందని గత పది సంవత్సరాలలో జగన్ గాని చంద్రబాబు గాని కేంద్రం నుండి ఏ ఒక్క రూపాయి తెలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ పార్టీ అయినా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి గెలిస్తేనే కేంద్రంలో కాంగ్రెస్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రతి రూపాయి కేంద్రం నుండి తెచ్చుకోవచ్చని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొడాలి శర్మ, బూర సుబ్రహ్మణ్యం, సిహెచ్ రాజేష్, ఈడే రామారావు, సిపిఐ నాయకులు మోదుమూడి రామారావు, మోదుమూడి అరుణకుమారి, ఇండియా కూటమి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఐదు సంవత్సరాలుగా
# జగన్ చేసిన మోసాలు, పెట్టిన ఇబ్బందులను ప్రజలు మర్చిపోలేదు

**-చంద్రబాబుపాలనను స్వాగతిస్తున్నారు**
**-4వ డివిజన్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ**

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్: గత ఐదు సంవత్సరాలుగా జగన్మోహన్రెడ్డి చేసిన మోసాలను, పెట్టిన ఇబ్బందులను రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు..శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్



పరిధిలోని అంబేడ్కర్ నగర్, కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీలో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ, గద్దె క్రాంతిలు సంయుక్తంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ వైఎస్. జగన్మోహన్రెడ్డి ఐదు సంవత్సరాలుగా ప్రజలకు చేసిన మోసాలు, పెట్టిన ఇబ్బందులను ప్రజలు మర్చిపోలేదన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు ఉద్యోగులకు 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చాడని చెప్పారు. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రివర్స్ ఫిట్మెంట్, జీతాలు సరిగా ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగులు అనేక మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురి చేశారని అందువల్ల పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో గంటకో విధంగా నిబంధనలను మారుస్తూ వారు ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ను వినియోగించుకోకుండా చేయాలనే ఆలోచన జగన్ ప్రభుత్వం ఉందన్నారు. జగన్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఉద్యోగులు తప్పకుండా పోస్టల్ బ్యాలెట్ను వినియోగించుకుంటారని చెప్పారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మ్యానిఫెస్టోకు ప్రజల మద్దతు ఉందన్నారు. జగన్మోహన్రెడ్డి ప్రకటించిన మ్యానిఫెస్టో వల్ల రాష్ట్రానికి జరిగే మేలు ఏమీలేదన్నారు. తాను అధికారంలోకి వస్తే మూడు రాజధానులు నిర్మాణం చేస్తానని జగన్ అంటున్నారని, అంటే ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేయరని స్పష్టమైందన్నారు. విజయవాడ రాజధానిగా ఉండాలా వద్దా అనే విషయాన్ని ఆలోచించి మే 13వతేదిన ఓటు వేయాలన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. పోలవరం, చింతలపూడి ప్రాజెక్టులను పూర్తి చేసుకుందామన్నారు. రైతులు, అక్వా రంగాన్ని జగన్ అభివృద్ధి చేయలేదన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలను అభివృద్ధి చేసుకుని రాష్ట్రాన్ని మొదటిస్థానంలో నిలబెడదామన్నారు. ప్రజలందరూ జగన్ పాలనను చీత్కరిస్తున్నారని గద్దె అనురాధ అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబునాయుడు పాలనను కోరుకుంటున్నారని చెప్పారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టోలో అంశాలు అమలు చేసుకోవడం వల్ల రాష్ట్రంలో సంక్షేమంతో పాటుగా అభివృద్ధి జరుగుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, గొల్లపూడి నాగేశ్వరరావు, సలిమిశెట్టి రాజామణి, కొర్రపాటి సురేంద్ర, కర్రి ఉమామహేశ్వరి, గొల్లపూడి అశోక్, మిక్కిలినేని బుజ్జిబాబు, మొవ్వ వెంకటరత్నం, పర్వతనేని రత్నశ్రీ తదితరులు ఉన్నారు.



# వైసిపి పాలన లో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదు

## బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్ , మేజర్ న్యూస్:సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ ముత్యాలంపాడు అల్లూరి సీతారామరాజు కల్యాణ మండపం వద్ద నుండి పసుపుతోట 1%ర్% లైన్ వరకు జనసేన భారతీయ జనతా పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు రోడ్ షో ద్వారా ఈ ఎన్నికల ప్రచార రోడ్ షో ను నిర్వహించారు.ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసిపి పాలన లో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదు అని,చంద్రబాబు నాయుడు గారు అనుభవమున్న వ్యక్తి,పవన్ కళ్యాణ్ గారు నిబద్దత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుంది ,జనసేన తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యింది అని..దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపి పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు ?20 రూపాయలు పైనే పెంచారని,తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసు సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబు గారికి మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం కూడా అదే అని,నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి అని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారు అని, వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకు



వచ్చారు. చివరకు అదీ లేక నిరుద్యోగులను మోసం చేసినది జగన్మోహన్ రెడ్డి .ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీతాలు, పెన్షన్ లు కూడా వచ్చే పరిస్థితి లేదు అని. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం ఈ 5 సంవత్సరాల లొనే బట్టబయలైంది అని...ఈరోజు ఈ వైసీపీ వచ్చిన తర్వాత దెబ్బతిన్నటువంటి పేద బడుగు బలహీనవర్గాల కు నారా చంద్రబాబునాయుడు గారు అయితేనే న్యాయం చేస్తారని నారా చంద్రబాబునాయుడు గారు తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రజలకు ఎప్పుడు తోడుగా నిలబడ్డాయని కాబట్టి గెలుపు మనదే అని..టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు అదేవిధంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు సంయుక్తంగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో లో మహిళలందరికీ %=ుజ% బస్సులో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు చొప్పున ఇవ్వడం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇవ్వడం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,20 లక్షల మంది యువతకు ఉపాధి నిరుద్యోగులకు యువకులం నిధి నుంచి నెలకు 3,000 నిరుద్యోగ భృతి, ఇంటింటికి మంచినీరు పథకం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండ, అలాగే పేదలను సంపన్నలను చేసే %ూ%4 ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం గురించి పూర్ %ుశీ% రిచ్ అనే పథకాలు వంటివి వారికి వివరించడం జరిగినది అని తెలిపారు...

ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఎన్నికలకు ఇంకా 10 రోజులు సమయం మాత్రమే మిగిలి ఉంది ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని పాల ద్రోలి మళ్లీ ప్రజలకు స్వర్ణ యుగం లాంటి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడానికి సైకిల్ గుర్తు మీద ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా కేసినేని శివనాద్ చిన్ని గారిని సెంట్రల్ నియోజకవర్గ %మీూ% అభ్యర్థిగా బొండా ఉమా మహేశ్వర రావు గారికి గెలిపించుకోవాలని కోరడం జరిగినది.

# మచిలీపట్నం గిలకలదిండి గ్రామంలో హెూరెత్తిన కొల్లు రవీంద్ర ఎన్నికల ప్రచారం

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం గిలకలదిండి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర





పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజానికం ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చి కొల్లు రవీంద్ర కి విశేష మద్దతును అందజేశారు. ప్రతి ఒక్క అన్న తమ్ముడు పూల వర్షంతో, గజమాలలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ స్వాగతం పలికారు.

# ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను ఓ ప్రొగ్రెస్ కార్డు మాదిరిగా పంపించిన మొనగాడు జగనన్న మాత్రమే

మచిలీపట్నం,మేజర్న్యూస్ : రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను ఓ ప్రొగ్రెస్ కార్డు మాదిరిగా పంపించిన మొనగాడు జగనన్న మాత్రమేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పేర్కొన్నారు. శనివారం ఆయన మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో 26వ డివిజన్ డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి



వెంకటేశ్వరరావు ఇంటి నుండి ప్రారంభమై 26, 27, 28, 29 డివిజన్లలో ఉదయం ఎన్నికల ప్రచారంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పర్యటించిన అన్ని డివిజన్లలో మహిళలు ఆయనకు విజయ హారతులు ఇచ్చి నుదిటిన వీర కుంకుమ తిలకం దిద్ది తమ ప్రాంతాల్లోకి ఆప్యాయంగా స్వాగతం పలికారు. వైఎస్సార్ సిపి అధికారం లోకి వచ్చిన నాటి నుంచి జగనన్న అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటే నమ్మకం, విశ్వసనీయ అని అన్నారు. పేదలకు సంక్షేమంఅందించి .అర్హులను జల్లెడ పట్టి మరీ వెతికి సంక్షేమం జగనన్న ప్రభుత్వం అందించిందన్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యేలు గడప గడపకు గతంలో వెళ్లడమూ ఎప్పుడూ జరగలేదని సామాజిక న్యాయం మాటల్లో కాదని దానిని చేతల్లో చూపిస్తున్న జనం మెచ్చిన నేత అని కొనియాడారు. ఈ ఎన్నికల్లో జగనన్నకు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు జరుగుతుందని పొరపాటున వేరే ఇతర పార్టీకు ఓటు వేస్తే పథకాలన్నీటీకి ముగింపు పలికినవారవుతామన్నారు. ఆరోగ్యశ్రీ, సంపూర్ణ పోషణ, ఫీజు రియంబర్స్మెంట్, గోరుముద్ద, ఈ పథకాలన్నీ ఆపడం ఎవరి చేత కాదన్నారు. జగనన్న ఎంతో కష్టపడితేనే ఈ పథకాలు అమలు అవుతున్నాయిని, వీటిని ఆపడం, తొలగించడం ఎవరి వల్ల కాదన్నారు. చంద్రబాబు తన మ్యానిఫెస్టోలో చెబుతున్న అలవికాని వాగ్దానాలు, అంతులేని అబద్ధాలు పథకాలను లక్షా 21 వేల కోట్ల రూపాయలు అవసరమని, జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఏడాదికి 29 వేల 100 కోట్లు ఖర్చు చేయాల్సిందే. అంటే.. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ 10 హామీలకు మన సంక్షేమ పథకాల కలిపి అమలు చేయాలంటే కచ్చితంగా అక్షరాల లక్షా 50 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. మరి ఇది ఎలా సాధ్యం అనిఅందరూ మనసు పెట్టి ఆలోచించాలని మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సలార్ దాదా, డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షైక్ అచ్చేబా, పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల కలలను సాకారం చేసేలా మేనిఫేస్టో

## కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య

నందిగామ, మే 4, మేజర్ న్యూస్: నియోజకవర్గ కూటమి టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య విస్తృంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరులపాడు మండలం జజ్జూరు,రంగాపురం, చెన్నారావుపాలెం,చౌటపల్లి, చట్టనవరం గ్రామాల్లో జరిగిన ప్రచారంలో ఆమెతో పాటు జనసేన, బీజేపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమకు అఖండ స్వాగతం లభించింది. వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసిగి వేసారిపోయారని అన్నారు. కూటమి మేనిఫోస్టో ప్రజల కలలను సాకారం చేసేలా ఉందన్నారు. కూటమి అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి పనుల గురించి తెలిపారు. చంద్రబాబు



సీఎం అవగానే ప్రజా మ్యానిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారని చెప్పారు. ఆ పథకాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల కష్టాలను తీర్చే నాయకులను ఎన్నుకోవాలని, మాయ మాటలను చెప్పే మొండితోక వసూల్ బ్రదర్స్ కు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలి అని సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.

గన్నవరం, మే 4, మేజర్ న్యూస్:సాధారణ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల సంఘం కల్పించిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్యోగులకు సూచించారు.71-గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి గన్నవరంలో జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను శనివారం కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ ఓటింగ్ కోసం అధికారులు చేసిన ఏర్పాట్లు పరిశీలించారు.గన్నవరం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పార్లమెంటు, అసెంబ్లీలకు వేరువేరుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేసినట్లు, సంబంధిత ఫారాలు, బ్యాలెట్లు ఉంచే కవర్లపై బ్యాలెట్ నెంబర్లు కరెక్ట్ గా వేయాలని, పోలైన ఓట్లు ఇన్ వ్యాలీడ్ కాకుండా ఉద్యోగులకు జాగ్రత్తలు తీసుకునే విధంగా సూచనల బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ విధులు కేటాయించిన ప్రొసైడింగ్ అధికారులు సహాయ ప్రొసైడింగ్ అధికారులు మైక్రో అబ్జర్వర్లకు శనివారం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్స్ లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.5వ తేదీ ఓపిఓలకు, 6వ తేదీ పోలీస్ సిబ్బంది, ఎసెన్షియల్ సర్వీసెస్, డ్రైవర్లు వీడియో గ్రాఫర్లు తదితరులకు అన్ని అసెంబ్లీ హెడ్ క్వార్టర్స్ లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు కలిగి ఉన్నవారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు 6వ తేదీ జిల్లా కేంద్రం మచిలీపట్నంలో పాండురంగ మున్సిపల్ హైస్కూల్లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సహాయ టర్నింగ్ అధికారి, తాసిల్దార్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విభజన హామీలు అమలు కావాలంటే కాంగ్రెస్‌నే గెలిపించాలి

**-పోలవరం పూర్తి ప్రత్యేక హోదా తప్పనిసరి**

**-ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మందా వజ్రయ్య,వల్లూరి భార్గవ్**

కంచికచర్ల మే 4 మేజర్ న్యూస్ ప్రజాస్వామ్యం మనుగడ సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్య అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శనివారం కంచికచర్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందా వజ్రయ్య విజయవాడ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లూరి భార్గవ్ ఇరువురు జాతీయ రహదారి అంతర్గత వీధులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలతో కలిసి పెద్ద ఎత్తున రోడ్డు షో నిర్వహించారు.

ఈ సందర్భంగా వజ్రయ్య మాట్లాడుతూ భవిష్యత్తు మారాలంటే పాలన మారాలని ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు.ప్రత్యేక హోదా రావాలంటే జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ ఉక్కును ప్రయివేటు పరం కాకుండా



కాపాడేది, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేది, విభజన హామీలు నేరవేర్చిది కాంగ్రెస్ మాత్రమేనని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ అభ్యర్థులను హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లు లను అభ్యర్థించారు. విజయవాడ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లూరి భార్గవ్ మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్, మరియు ఎన్ డి ఎ కూటమి ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర నష్టం కలిగిస్తుందని అధికార వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మోడీకి తొత్తులుగా మారాయని విమర్శించారు. సిఎం జగన్ అధికారం చేపట్టిన నాటినుండి దళితులకు చేసిన అభివద్ధి లేదని జగన్ గెలుపుకి దళితుల ఓట్లే కారణమన్నారు. దళితుల 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిందని బిసి మైనార్టీలకు పదవులు ఇచ్చారే కానీ వారికి ఇప్పటికీ ఒక కార్యాలయం కానీ కుర్చీ కూడా లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావలన్న విభజన హామీలు అమలు కావాలన్న రాష్ట్రానికి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా అమలకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సూదుల పూర్ణ,కొఠారు రవిబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద మహిళలు పాల్గొన్నారు.

## 100 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

గన్నవరం,(బాపులపాడు), మే 4, మేజర్ న్యూస్:బాపులపాడు మండలం, కాకులపాడు గ్రామంలో గన్నవరం ఎమ్మెల్యే వంశీ మోహన్ సమక్షంలో 100



కుటుంబాల వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నక్క గాంధీ, అవిరినేని, శేషగిరిరావు, డాక్టర్ శివ భరత్ రెడ్డి, సర్పంచ్ కాజా ప్రసాదు, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దయ్యాల విజయ నాయుడు, ఎంపీటీసీ మత్తిఉదయ శంకర్. ఎర్రంశెట్టి వీరాంజనేయులు, కాకులపాడు గ్రామ పార్టీ నాయకులు మూర్తి, మడిచర్ల సర్పంచ్ శ్రీను పాల్గొన్నారు.

# అసమర్ధ పాలకుడు జగన్, సామర్ధ్యం, సమర్ధత గల నాయకుడు చంద్రబాబు

**-కేశినేని శ్రీదేవి**

**-20వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

విజయవాడ, మేజర్ న్యూస్:జగన్ కూల్చివేతకు కేరాఫ్ అడ్రస్ అయితే..చంద్రబాబు అభివృద్ధికి మారు పేరు. జగన్ కక్షపూరిత రాజకీయాలు చేయటంలో మాస్టర్..చంద్రబాబు నిష్పాక్షికంగా వ్యవహరించే ప్రజా



నాయకుడు. అందుకే జగన్ సచివాలయ ఉద్యోగలకి చాలీచాలని విధంగా ఐదు వేల రూపాయలు జీతంగా ఇస్తే...చంద్రబాబు అధికారంలోకి రాగానే పదివేల రూపాయల జీతం అందించనున్నారు. సామర్ధ్యం, సమర్ధత గల నాయకుడు చంద్రబాబు అయితే, అసమర్ధ నాయకుడు జగన్ రెడ్డి అని కేశినేని శ్రీదేవి అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన విజయవాడ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ , తూర్పు నియోజకవర్గ టిడిపి శాసనసభ అభ్యర్థి గద్దె రామ్మోహన్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవి20వ డివిజన్ కృష్ణలంక ప్రాంతంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. అధికారంలోకి రాగానే చంద్రబాబు అమలు చేయబోయే సంక్షేమ పథకాలతో మహిళలకు జరగబోయే మేలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ విభజన అనంతరం రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నపటికీ నవ్యాంధ్ర సీఎంగా నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు. వీటితోపాటు రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులనూ చేపట్టిన సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడని అని కొనియాడారు. వైసీపీ పాలనలో అభివృద్ధి పరంగా ఎక్కడా ఒక్క ఇటుక కూడా వేయలేదని పేర్కొన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించటం సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకే వుందన్నారు. ప్రజలందరూ వారి రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేసి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్,



ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ ప్రెసిడెంట్ మోటేపల్లి చిన్నా, క్లస్టర్ ఇన్‌చార్జ్ మాదాల రాజ్యలక్ష్మీ, జనసేన పార్టీ డివిజన్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ జయకుమార్, బిజెపి డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ సిహెచ్. కనకదుర్గ, టిడిపినాయకులు చింతా వెంకటేశ్వరరావు, పోలాసి దుర్గారాణి, పులయోలు లక్ష్మీ, కొడాలి సాయిబాబు, సి.ఎమ్.శ్రీనులతోపాటు బిజెపి, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా వైసిపి న్యాయవిభాగం ప్రధాన కార్యదర్శిగా తాళపర్తి వెంకట్రావు

గన్నవరం, మే 4, మేజర్ న్యూస్:కృష్ణాజిల్లా వైసిపి న్యాయవిభాగం జిల్లా



ప్రధాన కార్యదర్శిగా గన్నవరం కి చెందిన సీనియర్ న్యాయవాది తాళపర్తి వెంకట్రావు ను నియమిస్తున్నట్లు వైసిపి అధిష్టానం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా లో పార్టీని మరింత పటిష్ట పరిచేందుకు సామాజిక న్యాయం పాటిస్తూ, వల్లభనేని వంశీ మోహన్ సూచించగా పార్టీ అధిష్టానం ఆమోదముద్ర వేసింది. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి మరింత తీసుకెళ్లడానికి వెంకట్రావు కృషి చేయాలని వంశీ సూచించారు.

## టిడిపిని వీడి వైసీపీలోకి చేరికలు..

జగ్గయ్యపేట, మే 4, మేజర్ న్యూస్: అమలకు సాధ్యం కానీ మోసపూరిత హామీలు ఇచ్చి చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపిని గెలిపించాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కోరారు.



నియోజకవర్గంలోని నందిగామ మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన 8 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని విడి ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఉదయభాను వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు. చేరిన వారిలో బత్తుల రామస్వామి, బత్తుల వెంకటేశ్వర్లు, గుంటక అమృతమ్మ, తాడికమల్ల రమేష్, మడుగు మధు, ఇజ్రాయిల్, మరి బాబు, గడ్డం భాస్కరరావు, కనకపుడి రాఘవులు తదితరులు చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జనరంజకంగా పాలన అందిస్తున్న జగనన్న

**దేవినేని అవినాష్...**

విజయవాడ కృష్ణలంక, మేజర్ న్యూస్:విజయవాడ తూర్పు నియోజకవర్గం లో గత ఐదేళ్ల టీడీపీ పాలనలో ఐదో డివిజన్ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని వైసీపీ తూర్పు ఇన్ చార్జి దేవినేని అవినాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక కొండ చిట్టచివరి అంచువరకు మంచినీరు అందించి ప్రజలకు తాగునీటి ఇక్కట్లు లేకుండా చేశామని అవినాష్ అన్నారు. కొండ ప్రాంత ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా క్రషి చేస్తున్నట్లు అవినాష్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం 5వ డివిజన్ పరిధిలోని క్రీస్తురాజు పురం కొండ పైన ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దేవినేని అవినాష్. ఈ సందర్భంగా అవినాష్ మీడియాతో మాట్లాడుతూ... గతంలో దేవినేని నెహ్రూ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జరిగిన అభివ్రద్ధి మినహా డివిజన్ లో గత పాలకులు ఎటువంటి పనులు చేపట్టలేదని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొండ చిట్టచివరి ప్రాంతం వరకు తాగునీటి కుళాయిలను ఏర్పాటుచేసి తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నారు. అనేక ప్రాంతాల్లో మెట్లను కూడా నిర్మించినట్లు తెలిపారు.వైస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ లు,కమ్యూనిటీ హాల్స్ అబివృద్ధి పనులు చేసాం అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జనరంజక పాలన అందిస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదిస్తున్నారని రానున్న ఎన్నికల్లో మళ్లీ తమ ప్రభుత్వమే ఏర్పడుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ అంబెద్కర్ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు సహకరించాలి

తిరువూరు, మే 4, మేజర్ న్యూస్: మే 5,6వ తేదిలలో జరుగనున్న పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల్లో పవిత్రమైన మీ ఓటుని ఫ్యాన్ గుర్తుపై ముద్రించి తిరువూరు లో మీ బిడ్డనైన నేను సా ది, ం చ్ బో యే ం ధర్మయుద్ధంలో భాగస్వాములై తిరువూరు అభివృద్ధికి తోడవ్వాలని కోరుతున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ దంపతులు కోరారు. అభివృద్ధి సంక్షేమం వైసిపి పార్టీతోనే సాధ్యమని, తిరువూరు నియోజకవర్గ ఓటర్లు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీని గెలిపించాలని కోరారు.



## మమ్మర ప్రచారంలో కొనసాగుతున్న నల్లగట్ల స్వామి దాస్

తిరువూరు, మే 4, మేజర్ న్యూస్: మండలం లోని జి కొత్తూరు గ్రామం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తిరువూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ పాల్గొన్నారు. గ్రామంలో యువత పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్వామిదాస్ కి ఘన స్వాగతం జి కొత్తూరు గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పలికారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి జగనన్న పథకాలను కొనసాగించాలని, కూటమి అభ్యర్థుల దొంగ మాటలు నమ్మొద్దని స్వామి దాస్ తెలిపారు



# తూర్పులో హట్టహాసంగా సాగిన రోడ్ షో

### 'గద్దె' "చిన్ని"లకు మద్దతుగా వంగవీటి రాధా



విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్:తూర్పు నియోజకవర్గంలో కూటమి అభ్యర్దులు గద్దె రామమోహన్ ను ఎమ్మెల్యేగా, కేశినేని చిన్నిని ఎం.పిగా గెలిపించాలని కోరుతూ శనివారం సాయంత్రం దర్శిపేట వద్ద నుంచి జరిగిన రోడ్ షోలో తెలుగుదేశం పార్టీ స్టార్ క్యాంపెయినర్ వంగవీటి రాధా కృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ రోడ్ షో సందర్భంగా జరిగిన బైక్ ర్యాలీలో తెదేపా, జనసేన, బి. జెపి పార్టీల శ్రేణులు వంగవీటి రాధా కృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలు, డీజె బ్యాక్సతో, పవన్ కళ్యాణ్, చంద్రబాబు ప్రసంగాల ఆడియోలతో యువకుల కేరింతల మధ్య కోలాహలంగా ఈ ర్యాలీ జరిగింది. తొలుత దర్శిపేట రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహించి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో వంగవీటి రాధాతో పాటు ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కేశినేని చిన్ని, అమ్మిశెట్టి వాసు, బొప్పన భవకుమార్, పోతంశెట్టి నాగేశ్వరరావులు ప్రచార రథంపై అభివాదం చేశారు. ప్రతి సెంటర్కు క్రేన్స్ ద్వారా ఏర్పాటు చేసిన ఘజమాలలతో అభిమానులు నాయకులపై వారికున్న ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ వంగవీటి రాధాకృష్ణ గారి రోడ్ షోకు అనూహ్యమైన స్పందన లభించిందన్నారు. తూర్పు నియోజకవర్గంలోని సలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై రోడ్ ను జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వంగవీటి రాధా నిస్వార్ధ ప్రజానాయకుడని అనేక సంవత్సరాలుగా ప్రజా సంక్షేమం కోసం, ఎదుటి వారికి సాయం చేయాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వంగవీటి రాధా రోడ్ షోతో తూర్పులో వార్ వన్సైడ్ అయిందని తెలిపారు.
కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజలంతా కూడా కూటమి ప్రభుత్వాన్ని చూడబోతున్నారని, జూన్ 3న చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారన్నారు. రాధా కృష్ణ ప్రచారం చేయడం తమకు మంచి మెజార్టీ తెస్తుందని, రాష్ట్రం మొత్తం రాధా పర్యటనలు చేస్తున్నారని అంత బిజీ షెడ్యూల్లో కూడా ఇక్కడ ప్రచారం చేయడం సంతోషకరమన్నారు.



# జగన్‌కు ఓటేస్తే పథకాల కొనసాగింపు -ఎమ్మెల్యే కొడాలి నాని

## 38వ రోజుకు చేరుకున్న ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం

నందివాడ, మేజర్ న్యూస్:ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం 38వ రోజుకు చేరుకుంది. నందివాడ మండలంలో శనివారం ఎమ్మెల్యే కొడాలి నాని తన పర్యటన చేపట్టారు. ఉదయం పూట మండలంలోని దండిగానవ్రాడి....అనవమనవ్రాడి...గొంగళ్ళవమాడి... గండేపూడి....పొణుకుమాడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని సాయంత్రం తమిరిస గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నందివాడ మండలంలోని గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కొడాలి నానికు పూల వర్షం కురిపిస్తూ గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే కొడాలి నాని నివాళులర్పించారు. ప్రతి గ్రామంలో వందలాది మంది తరలివచ్చి ఎమ్మెల్యే కొడాలి నానిను తమ గ్రామాల్లో పూల వర్షంతో నడిపించారు. మీ ఊరికి మంచి జరిగితేనే జగనన్నను ఆశీర్వదించండి.. మా పాలనలో మార్పు కనపడితే మద్దతు ఇవ్వండని ప్రజానీకానికి ఎమ్మెల్యే నాని విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రచారంలో తనపై ఆప్యాయత, అనురాగాలు చూపిస్తున్న ప్రతీ ఒక్కరికీ ఎమ్మెల్యే కొడాలి నాని కృతజ్ఞతలు తెలియజేశారు. తొమ్మిది రోజుల పాటు జరగనున్న కురుక్షేత్ర సంగ్రామంలో ప్రజలందరూ సీఎం జగన్ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల భవిష్యత్తును, పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు అని ఎమ్మెల్యే నాని పేర్కొన్నారు. జగన్‌కు ఓటేస్తే పథకాల కొనసాగింపు ఉంటుందని.... చంద్రబాబుకు ఓటేస్తే పథకాల ముగింపు అని ఆయన విమర్శించారు. చంద్రబాబుకు ఓటేస్తే సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని.. ఆయనకు ఓటేస్తే వదల బొమ్మాళీ అంటూ పశుపతిలా బయటకు వస్తాడని విమర్శలు గుప్పించారు. పెన్షన్ల మీదే చంద్రబాబు బృందం గురిపెట్టిందని ఎమ్మెల్యే కొడాలి నాని ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు మీరు ఇచ్చిన పెన్షన్ కేవలం వెయ్యి రూపాయలు.. ఇప్పుడు పెన్షన్ మూడు వేలు చేసి ఇంటికి పంపుతుంది సీఎం జగన్ అని అన్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు చంద్రబాబు 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ ఇచ్చేవారని.. వైసీపీ ప్రభుత్వం వచ్చాక అక్షరాల 66 లక్షల మందికి జగన్ ప్రభుత్వం పెన్షన్ ఇస్తుందన్నారు. పెన్షన్ కూడా నేరుగా ఇంటికే వచ్చేలా ఏర్పాటు చేశామన్నారు. ఎప్పుడైతే చంద్రబాబు కన్ను పెన్షన్ల మీద పడిందో ఇబ్బందులు వచ్చాయని.. తన మనిషి నిమ్మగడ్డ రమేష్‌తో ఫిర్యాదు చేయించారన్నారు. కడుపు మంట చల్లారాక వృద్ధులు బ్యాంకుల చుట్టూ పెన్షన్ల కోసం తిరిగేలా చేశాడని ఆరోపించారు. చేసిన దౌర్భాగ్యపు పనిని ఒప్పుకోలేక ఆ నెపాన్ని సీఎం జగన్ పై వేస్తూ రాద్ధాంతం చేస్తున్నారని కొడాలి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుష్ట చతుష్టయం అంతా కలిసి దారుణమైన రాజకీయాలు చేస్తున్నారన్నారని ఆయన మండిపడ్డారు..."58 నెలల కాలంలో మా పరిపాలన మొత్తం మీరు



చూశారు.. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశానని చెప్పుకునే పెద్ద మనిషి పెన్షన్ ఇళ్ళకు పంపాడా..ఏ ఒక్క రోజు కూడా అవ్వాతాతల గురించి ఆలోచించారా.. జూన్ 4 దాకా ఓపిక పట్టండి.. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసంతకం నీకోసమే పడతానని సీఎం జగన్ ప్రకటించారన్నారు. మేము అధికారంలోకి వచ్చాక వాలంటీర్లు ఇంటికి వచ్చి పెన్షన్లు అందిస్తారని.. సీఎం జగన్ అధికారంలో ఉంటేనే పెంచిన అన్నీ పథకాలు.. ప్రతీ విద్యార్థికి డిజిటల్ చదువులు.. ప్రతి ఒక్కరికి వైద్య సదుపాయాలు అందుతాయని కొడాలి నాని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయాలి.. మన జగనన్న అధికారంలో ఉంటేనే బటన్ నొక్కి పథకాలు.. ఇంటికే పౌర సేవలు.. సంక్షేమ పథకాలు."అందుతాయన్నారు.
సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్ అంటున్నారని.....
ఒక్కొకరికి కేజీ బంగారం, బెంజి కారు అంటున్నారని వారి మాయమాటలను నమ్మవద్దని కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి మోసాలను, రాజకీయాలకు తగిన బుద్ధి చెప్పాలని.. బంగారు భవిష్యత్తు కోసం ఫ్యాను గుర్తుకు రెండు బటన్లు నొక్కాలని కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జడ్పిటిసి కందుల దుర్గాకుమారి, ఏపీ టూరిజం డైరెక్టర్ నగుళ్ళ సత్యనారాయణ, కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కొండపల్లి రంగారెడ్డి, గుడివాడ నియోజకవర్గం బూత్ కమిటీ ప్రెసిడెంట్ బట్టిపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు పిట్ట విశ్రాంతమ్మ, గుత్తా సత్యనారాయణ (చిన్ని), గుజ్జుల చైతన్య జ్యోతి, సచివాలయ కన్వీనర్ చైర్మన్ దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ కొండపల్లి కుమార్ రెడ్డి, సర్పంచులు జాజుల జోస్నా దేవి, కర్నాటి సత్యనారాయణ,తెనాలి అనరుణకుమారి, వసంతల సత్యవతి, గూడపాటి రజిని, జాజుల జోత్స్నా, లిదండేపూడి, గొంగళ్లమూడి, అనామనపూడి, గండేపూడి, పొణుకుమాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి వైస్ సర్పంచ్ తొలిమెల్లి జడ్జి, జాజుల వాసు, సగ్గుర్తి సాయిబాబు, లేళ్ళ రవికుమార్, లేళ్ళ మహేష్ బాబు, పరిసే కరుణాకర్ రావు, క్రాంతి, ప్రశాంత్, ఉప్పులేటి జోజి బాబు, అబ్బూరి జోజి బాబు, జి వెంకటరెడ్డి, పెంట వెంకటేశ్వర రావు, కర్నాటి శ్రీనివాసరావు, ఉమ్మడి మాణిక్యాల రావు, గజ్జల వెంకటేశ్వర రావు, ఉమ్మడి రాము, తంగుడు సతీష్, సప్ప పవన్ కుమార్, తమరాపు సూరిబాబు, చిప్పాడ ప్రసాద్, కర్నాటి ప్రసాద్, ఉబ్బ వెంకన్న, ఉబ్బ వెంకటేశ్వర రావు, కటారి ఏడుకొండలు, తెనాలి కిషోర్ కుమార్, మెండెం పూర్ణరాజు కుమార్, మానేపల్లి సెద్రకు, కత్తుల జయరాజు, తీట్ల బుజ్జి, బండి చిట్టిబాబు, బండి ఎర్రయ్య, జంగం నీలంబరం, మానేపల్లి రవి, మెండెం రవి తేజ, బండి సురేష్, జంగం వెంకట రత్నం, బండి ప్రసన్నకుమార్, లంకపల్లి కోటేశ్వరరావు, మానేపల్లి వేణు, కొత్తపల్లి అభిషేకం, బర్ల సర్వేశ్వరరావు, కత్తుల కిరణ్ కుమార్, మద్దల గోవర్ధన రావు, బండి రాజేష్, బండి చిన్న వీరాస్వామి, తీట్ల సంసోను,లినందివాడ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మొంద్రు వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట నాగరాజు, కందుల నాగరాజు, చింతాడ నాగూరు, పరిమి అమృత బాబు, పామర్తి మురళీకృష్ణ, బేతపూడి నవరత్నరాజు, రాజులపాటి చంద్రశేఖర్, కొండపల్లి చంద్రశేఖర రెడ్డి, కటికల సూర్యచంద్ర, రాజేష్, పూడి సుధాకర్ రావు, సకలాబత్తిన దిలీప్ కుమార్, మేడేపల్లి ప్రసాద్, పేయల శివ, లినియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి పర్వతనేని ఆనంద్, గిరి బాబాయ్, పిల్లి బెనర్జీ, సూరపనేని కళ్యాణ్, తోట రాజేష్, ఘంటా సురేష్, పుల్లెట్టుకుర్తి వినయ్, చుండి బాబి, చుండూరి శేఖర్, నీరుడు ప్రసాద్, గుడివాడ టౌన్, రూరల్, , గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్సీ అరుణ్ పరామర్శ

నందిగామ, మే 4, మేజర్ న్యూస్: పట్టణంలోని 6 వ వార్డులో పాముల కోటయ్య బాబు మృతి చెందడంతో శనివారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు శాసనమండలి సభ్యులు డాక్టర్



మొండితోక అరుణ్ కుమార్ అర్పించారు. అనంతరం పట్టణంలోని 6 వ వార్డులో షేక్ బడే మియా మృతి చెందడంతో శనివారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి, ధర్మవరప్పాడు తండాలలో తాతయ్య ఎన్నికల ప్రచారం

జగ్గయ్యపేట, మే 4, మేజర్ న్యూస్ : ఈనెల13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా జగ్గయ్యపేట మండలంలో తిరుమలగిరి, ధర్మవరప్పాడు గ్రామాలలో టిడిపి జాతీయ కోశాధికారి, ఎన్డీఏ కూటమి జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



టిడిపి,బిజెపి,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళదామని తాతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,బిజెపి,జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపికి ఓటు వేస్తే విజయవాడ తూర్పు నియోజకవర్గం నాశనమే

### అవినాష్ సోదరీ క్రాంతి

విజయవాడ కృష్ణలంక , మేజర్ న్యూస్:రాష్టం లో టిడిపి పార్టీ అధికారం లోకి వస్తే రాష్టం తో పాటు, విజయవాడ తూర్పు నియోజకవర్గం కూడా నాశనమే అని మళ్ళీ జన్మ భూమి కమిటీల పాలన అని రాష్ట్రాన్ని దోచుకొని.... దాచుకోవటమే..అని దేవినేని అవినాశ్ సోదరీ క్రాంతి అన్నారు. శుక్రవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని 13 వ డివిజన్ కౌండిన్య నగర్,పాముల వారి స్ట్రీట్ ప్రాంతాలలో దేవినేని క్రాంతి, కేశినేని హైమ, డివిజన్ లోని ప్రాంతాలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటి ఇంటి తిరిగి తూర్పు నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను మ్యానిఫెస్టో కరపత్రాలు అందించి, తమ అమూల్య ఓటు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో 13 వ డివిజన్ అధ్యక్షులు,వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలుగుదేశం గెలుపు మైనారిటీల భవిష్యత్తుకు మలుపు

### మైనారిటీలకు అండగా బోండా ఉమా

విజయవాడ సెంట్రల్ , మేజర్ న్యూస్: సెంట్రల్ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో కష్టపడి పని చేసిన కార్యకర్తలను గుర్తించి వారిని గౌరవించి నియామక పాత్రలను అందిచి నియోజకవర్గ మరియు పార్లమెంటు నాయకులుగా బాధ్యతలు అప్పగించిన బోండా ఉమా ఈసందర్భంగా బోండాఉమా మాట్లాడుతూ గత కూటమి ప్రభుత్వంలోనే మైనారిటీలు అభివృద్ధి చెంద్యారు 2019లో మైనారిటీ ఓట్లతో గెలిచి గద్దేనేక్కిన జగన్ రెడ్డి మైనారీలను అదపాతలనికి తొక్కుతూ గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఇచ్చే దుల్హన్ పథకం,రంజాన్ తోఫా,మౌజన్ ఇమామ్ ల జీతలు, ఖబ్రస్తాన్ ల మరమ్మతులు,మైనారిటీ విదేశీ విద్యా,దుఖాన్ మఖాన్ పథకం,రొష్నీ పథకలతో పాటు మైనారిటీ కార్పొరేషన్ నుంచి ఇచ్చే సబ్సిడీలోన్లు జగన్ రెడ్డి ఆపేసి మైనారిటిలను ఎందుకు మోసం చేశాడో చెప్పాలని బోండాఉమా డిమాండ్ చేస్తూ రేపు వచ్చేది కూటమి ప్రభుత్వమేఅని కూటమి ప్రభుత్వం వచ్చిన



తరువాత తెలుగుదేశం పార్టీ మైనారిటీలకు అండగా నిలబడి గతంలో కంటే కూడా ఇంక మెరుగైన పథకాలతోపాటు మెరుగైన భవిష్యత్తు అందించే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది అని హామీ ఇస్తు షేక్ మస్తాన్ కి పార్లమెంటు మైనారిటీ అధికార ప్రతినిధిగా, షేక్ వలికి పార్లమెంటు కార్యదర్శిగా, ఇబ్రహీం కి సెంట్రల్ నియోజకవర్గ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడిగా, సయ్యద్ నజీముదీన్ కి సెంట్రల్ నియోజకవర్గ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా, సయ్యద్ అక్బర్ కి సెంట్రల్ నియోజకవర్గ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా, నియామక పాత్రలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌస్ భాషా, అధ్యక్షుడు షేక్ అన్వర్, షేక్ జాన్ వలి, అధికార ప్రతినిధి బడేబాజీ,బంగారు నాయుడు, షేక్ దీల్ ఫికర్అలి ,షేక్ బాజీ,షేక్ రహీమ్, సయ్యద్ గౌసియా, షేక్ గౌసియా, మైనారిటీ నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి

### ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ సూచన

పామర్రు, మే 4 మేజర్ న్యూస్:సాధారణ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల సంఘం కల్పించిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్యోగులకు



సూచించారు. 77-పామర్రు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పామర్రు జడ్పీ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను శనివారం కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ ఓటింగ్ కోసం అధికారులు చేసిన ఏర్పాట్లు పరిశీలించారు. పార్లమెంటు, అసెంబ్లీలకు వేరువేరుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని, సంబంధిత ఫారాలు, బ్యాలెట్లు ఉంచే కవర్లపై బ్యాలెట్ నెంబర్లు కరెక్ట్ గా వేయాలని, పోలైన ఓట్లు ఇన్ వ్యాలీడ్ కాకుండా ఉద్యోగులకు జాగ్రత్తలు తెలపాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ విధులు కేటాయించిన ప్రొసైడింగ్ అధికారులు సహాయ ప్రొసైడింగ్ అధికారులు మైక్రో అబ్జర్వర్లకు ఈరోజు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్స్ లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5వ తేదీ ఓపిఓలకు, 6వ తేదీ పోలీస్ సిబ్బంది, ఎసెన్షియల్ సర్వీసెస్, డ్రైవర్లు వీడియో గ్రాఫర్లు తదితరులకు అన్ని అసెంబ్లీ హెడ్ క్వార్టర్స్ లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు కలిగి ఉన్నవారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు 6వ తేదీ జిల్లా కేంద్రం మచిలీపట్నంలో పాండురంగ మున్సిపల్ హైస్కూల్లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రిటర్నింగ్ అధికారి బి.శ్రీదేవి, సహాయ రిటర్నింగ్ అధికారి,మొవ్వ తాసిల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అధికార, ప్రతిపక్ష పార్టీలకు రైతులంటే చిన్న చూపా?

-మేనిఫెస్టోలో రైతులకు సరైన హామీ ఒకటి లేదు

-రైతు సంఘం రాష్ట్ర నాయకులు

-హనుమానుల సురేంద్ర నాధ్ బెనర్జీ

చల్లపల్లి మేజర్ న్యూస్ అధికార, ప్రతిపక్ష పార్టీలు రైతులను చిన్నచూపు చూస్తున్నాయని, తమ మేనిఫెస్టోలో రైతులకు సరైన భరోసా ఇవ్వలేకపోయాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ విమర్శించారు. చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో రైతులతో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ మేనిఫెస్టోలో రైతుబంధు 16,000 నుంచి 20వేలు మాత్రమే ప్రకటించారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లోలాగా బోనస్ ప్రకటించకపోవడం దురదృష్టకరమన్నారు. కేరళ తెలంగాణలో రైతులకు బోనస్ లు ఇస్తున్నారని తద్వారా కవులు రైతుల కూడా లాభం జరుగుతుందని ఆదిశగా పార్టీలు ఆలోచించాలని సలహా ఇచ్చారు. ఎకరానికి 15,000 పెట్టుబడి సహాయంగా అందించే దిశగా ఆలోచన చేయాలన్నారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు అధికార,ప్రతిపక్ష పార్టీలు తమ మేనిఫెస్టోలో పోలవరం ప్రాజెక్టుపై స్పష్టమైన హామీ ఇవ్వలేదని పేర్కొన్నారు. కాలువల ఆధునీకరణ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మాత్రమే జరిగిందని, ఇప్పటివరకు కాలువలు ఆధునికరణపై ఆయా పార్టీలు స్పష్టమైన హామీ ఇవ్వలేదని తెలిపారు. తమ మేనిఫెస్టోలో స్మార్ట్ మీటర్ విధానాన్ని రద్దు చేస్తామని గాని, ల్యాండ్ టైటిల్ యాక్టు విధానానికి వ్యతిరేకమని గాని స్పష్టంగా తెలియజేయకపోవడం రైతులకు అన్యాయం జరిగే విధంగా ఉందని పేర్కొన్నారు. డిసెంబర్లో వచ్చిన మిచాన్ తుఫాన్ వల్ల నష్టపోయిన



రైతాంగానికి ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని, అధికారంలోకి వస్తే నష్టపరిహారం అందించి ఆదుకుంటామని స్పష్టమైన హామీ ఏ మేనిఫెస్టోలో లేదని పేర్కొన్నారు. రైతులకు న్యాయం జరిగే విధంగా తమ పార్టీలు మేనిఫెస్టోలను తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం నాయకులు వేమూరి రత్నగిరి రావు, గోగినేని రత్తయ్య, గుత్తికొండ జ్యోతి, కొర్రపాటి ముఖర్జీ, కొల్లూరు శ్రీధర్, నక్క శ్రీనివాసరావు సిద్దా బత్తుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అడుగు పెనమలూరు నియోజకవర్గం అభివృద్ధి వైపు

### ఎన్నికల ప్రచార కార్యక్రమంలో జోగి రమేష్

కంకిపాడు, మేజర్ న్యూస్: మండలంలోని దావులూరు గ్రామం నందు ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా ప్రతి ఒక్కరిని కలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, పట్టణంలో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలే కాదు..జగన్ తో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విసిగిపోయారు

**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**-వైసిపి వీడిన సిటీ జనరల్ సెక్రటరీ ముత్యం ముణెమ్మ**
**-ఎన్టీఆర్ భవన్ లో పసుపు కండువా కప్పుకున్న ముణెమ్మ**
**-ముణెమ్మకి మద్దతుగా వైసిపి వీడిన 200 మంది నాయకులు, కార్యకర్తలు**
**-టిడిపిలోకి ఆహ్వానించిన కేశినేని శివనాథ్**

విజయవాడ : ఒక్కఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన జగన్ కక్షపూరిత రాజకీయాలు, నియంతృత్వ పాలనతో ప్రజలే కాదు..వైసిపి నాయకులు, కార్యకర్తలు విసిగిపోయారు.అంతే కాదు రాష్ట్రాన్ని దోచుకుతినటం తప్ప, అభివృద్ధి చేయడనే విషయం అర్థమైంది. అందుకే జగన్ ను ఓడించేందుకు, రాష్ట్రాభివృద్ధి కాంక్షించి చంద్రబాబును గెలిపించుకునేందుకు వైసిపి కార్యకర్తలు, నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో పశ్చిమనియోజకవర్గం 38వ డివిజన్ నుంచి వైసిపి వీడి తెలుగుదేశంపార్టీలోకి శనివారం భారీ చేరికలు జరిగాయి. తెలుగుదేశం సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు నేతృత్వంలో,



టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ సమక్షంలో వైసిపి సిటీ జనరల్ సెక్రటరీ ముత్యం ముణెమ్మ టిడిపి లో జాయిన్ అయ్యారు. ముత్యంమణెమ్మకు మద్దతుగా పల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 200 మంది వైసిపి కార్యకర్తలు, నాయకులు ఆ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికి కేశినేని శివనాథ్, బొమ్మసాని సుబ్బారావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మీ అందరి రాకతో తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గంలో మరింత బలపడిందన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా సుజనా చౌదరితోపాటు తోడుగా అండగా నిలబడతానని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. మంచి ప్రభుత్వాన్ని గెలిపించుకుని కలల రాజధాని అమరావతి నిర్మించుకుందామని తెలిపారు. ఇక బొమ్మసాని సుబ్బారావు మాట్లాడుతూ జగన్ కి అమరావతిని రాజధాని నిర్మించటం ఇష్టం లేదు. అందుకే మేనిఫెస్టోలో కూడా మూడు రాజధానులంటూ మాట్లాడాడు. మనకు అమరావతి కావాలంటే ఎన్టీయే కూటమిని గెలిపించుకోవాలన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఓటర్లు రెండు ఓట్లు ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ కి సైకిల్ గుర్తుపై, ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరికి కమలం గుర్తు



పై వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లా,38వ డివిజన్ ప్రెసిడెంట్ పితాని పద్మ, డివిజన్ సెక్రటరీ సురభి బాలు, పశ్చిమ నియోజకవర్గ బిసి సెల్ ఉపాధ్యక్షులు చింతపల్లి సత్యం, మాజీ కార్పొరేటర్ షేక్ కరీముల్లా పాల్గొన్నారు.

# జగన్ పాలనపై ప్రజల్లో విరక్తి, కూటమికే అత్యధిక ప్రజామద్దతు

**-కేశినేని శ్రీదేవి**
**-11వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

విజయవాడ: గత ఐదేళ్లుగా జగన్ కక్షపూరిత రాజకీయాలు చూసి ప్రజలకు విరక్తి వచ్చింది. ప్రజలకే కాదు రాష్ట్రాన్ని సర్వనాశనం, విధ్వంసం చేయటం



చూసి ఆ పార్టీ నాయకులు కూడా భయపడుతున్నారు. జగన్ పాలనలో ముప్పై ఏళ్ల వెనక్కి వెళ్లిన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించగల సత్తా చంద్రబాబుకే వుందని వైసిపి నాయకులు, కార్యకర్తలు నమ్ముతున్నారు. అందుకే టిడిపిలోకి ఆ పార్టీ నుంచి వలసలు పెరిగాయని...ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తుందని కేశినేని శ్రీదేవి అన్నారు. తూర్పు నియోజకవర్గం 11వ డివిజన్ పంట కాలువ రోడ్డు ప్రాంతంలో టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ విజయాన్ని కాంక్షిస్తూ కేశినేని శివనాథ్ సోదరి, కేశినేని శ్రీదేవి శనివారం విస్తృతంగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం భాగ్య బజార్, అచ్చమ్మ బజార్, మారీడు పుల్లరావు స్ట్రీట్, దానయ్య బజార్,కరణం బజార్, కిలారు వారి స్ట్రీట్, యాదవ బజార్ లలో సాగింది. కేశినేని శ్రీదేవి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. మే 13వ తేదీన ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ కి, ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ కి సైకిల్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళ సంఘం అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, 11వ డివిజన్ ప్రెసిడెంట్ కోనేరు రాజేష్, సెక్రటరీ పామర్తి



కిషోర్, దేవరపల్లి ఆంజనేయులు, లంక రేవంత్ కుమార్, పాలడుగుదుర్గ ప్రసాద్, జనసేన నాయకులు పాశం సుజాత, దిమిలి వెంకట్, బిజెపి నాయకులు తులిమిల్లి రాధ లతో పాటు ఎన్టీయే కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

తిరువూరు, మే 4, మేజర్ న్యూస్: గంపలగూడెం మండలం కొత్తర్లపాడు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జనసేన పశువులేటి మాధవరావు జనసేన మండల పార్టీ అధ్యక్షుడు చింతలపాటి వెంకటకృష్ణ రావు గాదెవారిగూడెం సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ నుండి జనసేనలోకి 30 కుటుంబాలు జనసేనపార్టీలో చేరారు. వారందరికీ మండల పార్టీ అధ్యక్షులు జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు నుంచి మీరందరూ కూడా మా కుటుంబ సభ్యులు లాగానే భావిస్తాం రాబోయే రోజుల్లో ఉమ్మడి ప్రభుత్వం వస్తుంది కనుక మీ అందరికీ మేము అండగా ఉంటామని వారికి భరోసా కల్పించి ఆహ్వానించారు. అదేవిధంగా గారేవారిగూడెం సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటు కూడా ఇప్పటం సభలో పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేకఓటుని చీలనివ్వను అన్నారు. కనుక ఆయన ఆశయాలు మచ్చి మీరందరూ వచ్చినందుకు మీకు పార్టీ అండగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో మనమందరం కలిసికట్టుగా పనిచేసే ఇక్కడ పోటీ చేసినటువంటి జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ తిరువూరు నియోజకవర్గ అభ్యర్థి శ్రీ కొలికిపూడి శ్రీనివాసరావు గని అలాగే విజయవాడ పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి శ్రీ కేశినేని శివనాథ్ చిన్ని ని రెండు గుర్తులు సైకిల్ గుర్తుకే వేసి అఖండ విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ నాయకులు దండాల తిరుపతిరావు పసుపులేటి కృష్ణ ,ఆంజనేయులు కృష్ణ రావు బాలకృష్ణ నాగబాబు కొత్తర్లపాడు గ్రామ కమిటీ సభ్యులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన నరేందర్ సింగ్ బాలి

జగ్గయ్యపేట, మే 4, మేజర్ న్యూస్: మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి జగ్గయ్యపేట నియోజకవర్గం జగ్గయ్యపేట మండలంలోని జగ్గయ్యపేట



మున్సిపాలిటీ , చిలకల్లు, తక్కెళ్లపాడు, అనుమంచిపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యుత్తు, ఫ్యాన్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు, షామియానా వసతులను సక్రమంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని బి ఎల్ ఓ లను ఆదేశించారు. అధిక శాతం పోలింగ్ జరిగేటట్లు తగిన చర్యలు తీసుకోమని ఆదేశించారు.జగ్గయ్య పేట పట్టణం లోని జడ్పీ హైస్కూలు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎలక్షన్ స్టాఫ్ శిక్షణా తరగతులను, పోస్టల్ బ్యాలట్ ప్రక్రియను పరిశీలించారు.

## పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మచిలీపట్నం, మేజర్న్యూస్ : సాధారణ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల సంఘం కల్పించిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ద్యోగులకు సూచించారు. 78 -పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పెనమలూరు జడ్పీ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను శనివారం కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ ఓటింగ్ కోసం అధికారులు చేసిన ఏర్పాట్లు పరిశీలించారు. పార్లమెంటు, అసెంబ్లీలకు వేరువేరుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని, సంబంధిత ఫారాలు, బ్యాలెట్లు ఉంచే కవర్లపై బ్యాలెట్ నెంబర్లు కరెక్ట్ గా వేయాలని, పోలైన ఓట్లు ఇన్



వ్యాలీడ్ కాకుండా ఉద్యోగులకు జాగ్రత్తలు తెలపాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ విధులు కేటాయించిన ప్రొసైడింగ్ అధికారులు సహాయ ప్రొసైడింగ్ అధికారులు మైక్రో అబ్జర్వర్లకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్స్ లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5వ తేదీ ఓపిఓలకు, 6వ తేదీ పోలీస్ సిబ్బంది, ఎసెన్షియల్ సర్వీసెస్, డ్రైవర్లు వీడియో గ్రాఫర్లు తదితరులకు అన్ని అసెంబ్లీ హెడ్ క్వార్టర్స్ లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు కలిగి ఉన్నవారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు 6వ తేదీ జిల్లా కేంద్రం మచిలీపట్నంలో పాండురంగ మున్సిపల్ హైస్కూల్లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తాడిగడప మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, సహాయ టర్నింగ్ అధికారి, తాసిల్దార్ పి ఎన్ డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తెలుగు రాష్ట్రాల్లో ప్రచురితమవుతున్న ప్రముఖ దిన పత్రిక ఎన్‌డిపి 'సూర్య'లో వ్యాపార, ఇతర ప్రకటనలు ఇచ్చి తమ పత్రికను ప్రోత్సహించాలి. ప్రకటనలకోసం ఈక్రింది నెంబర్లను సంప్రదించాలి.
1. 9603461255
2. 9494662279